ఉగాది సందర్భంగా కవి, రచయిత కెంగార మోహన్‌ను సన్మానిస్తున్న మంత్రి భరత్, కలెక్టర్ రంజిత్ బాషా

టెస్ట్ పాస్ అవ్వాల్సిందే

- అందుబాటులోకి ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్
- పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

డ్రైవింగ్ టెస్ట్ పాస్ అయ్యేందుకు గతంలో చాలా మంది అడ్డదారులు తొక్కేవారు. కాస్తో కూస్తో డ్రైవింగ్ వచ్చినా డ్రైవింగ్ లైసెన్స్ పొందేవారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ అందుబాటులోకి తెచ్చింది. దాంతో సాంకేతిక ఆధారంగా డ్రైవింగ్ పరీక్ష నిర్వహిస్తారు. టెస్ట్ పాస్ అయితేనే లైసెన్సును మంజూరు చేస్తారు. ప్రస్తుతం కర్నూలులో ఈ ట్రాక్ అందుబాటులోకి రాగా నంద్యాలలో ట్రాక్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపారు. డోన్‌లో ట్రాక్ నిర్మాణ పనులు సాగుతున్నాయి...

ఆర్‌టిఒ ఆఫీసులో ఏమాత్రం పలుకుబడి ఉన్నా గతంలో డ్రైవింగ్ లైసెన్స్ వచ్చేది. టెస్ట్‌లో పాల్గొనక పోయినా ఫర్వాలేదు. వచ్చీరాని డ్రైవింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలూ తరచుగా జరుగుతూనే ఉన్నా యి. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవింగ్ నాపుణ్యా లు తప్పనిసరిగా ఉండాల్సిందేనన్న ఆలోచనతో రవాణాశాఖ సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా సిఫార్సులకు, మధ్యవర్తులకు చెక్ పెట్టినట్లైంది. తప్పనిసరిగా డ్రైవింగ్ టెస్టులో పాల్గొని అందులో పాస్ కావాల్సిందే. లేదంటే మళ్లీ దరఖాస్తు చేసుకుని టెస్టులో పాస్ అవ్వాల్సిందే. కర్నూలు శివారు బి.తాండ్రపాడు లోని ప్రాంతీయ రవాణాధికారి ప్రాంగణంలో ఇటీవల ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్- ఏడీటీటీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీని కోసం 200 మీటర్ల డ్రైవింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. నిత్యం 30 మంది వరకు డ్రైవింగ్ లైసెన్సు పరీక్షల కోసం వస్తున్నారు. డ్రైవింగ్‌లో పూర్తిస్థాయిలో ప్రావీణ్యం ఉన్నవారే ఉత్తీర్ణులవుతున్నారు. ట్రాక్‌పై అవగాహన లేకపోవడం వల్ల పరీక్షలో ఎక్కువమంది తప్పుతున్నారు. డ్రైవింగ్‌లో శిక్షణనిచ్చే పాఠశాలలు సైతం ట్రాక్ ను పరిశీలించి ఇదే విధంగా తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. డ్రైవింగ్ ట్రాక్ చుట్టూ 20 స్తంభాలు ఏర్పాటు చేశారు. ప్రతి స్తంభానికి నాలుగు కెమెరాలు, సెన్సార్లు, సిగ్నల్ లైట్లు పెట్టారు. ట్రాక్ చుట్టూ ట్రాఫిక్ డివైడర్లు ఉంచారు. డ్రైవింగ్ చేసే వాహనదారుడి వాహనానికి కెమెరాతో కూడిన చరవాణిని ముందు పెడతారు. వాహనదారుడు ట్రాక్ డ్రైవింగ్ మొదలుపెట్టినప్పటి నుంచి పూర్తయ్యేదాకా కంప్యూటర్‌లో వివరాలు నమోదవుతాయి. వాహనదారుడు ఏమాత్రం సిగ్నల్ జంప్ చేసినా, ట్రాఫిక్ డివైడర్ తాకినా అపసవ్య మార్గంలో వెళ్లినా, ఇండికేటర్లు వేయకపోయినా, కుడి, ఎడమ వైపు మలుపు తిరిగేముందు సిగ్నళ్లు వేయకపోయినా, నాలుగు చక్రాల వాహనదారులు రివర్స్ చేయకపోయినా డ్రైవింగ్ పరీక్షలో అర్హత సాధించడం కష్టమే. వాహనం నడిపే వివరాలన్నీ సెన్సార్ ద్వారా కంప్యూటర్‌లో నమోదవుతాయి. డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చేవారు అధికశాతం ఫెయిల్ అవుతుండటంతో మొదట వారికి కొత్త ట్రాక్‌ను పరిశీలించమని చెబుతారు. ఆ తర్వాత పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష వల్ల తమకే మేలని అభ్యర్థులు చెబుతుండగా ఇలాంటి విధానం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించటానికి అవకాశం ఉంటుందన్నదని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నిర్మాణ పనులు డోన్‌లో సాగుతున్నాయి. నంద్యాలలో ట్రాక్ ఏర్పాటు చేసేందుకు స్థలం కోసం అధికారులు ప్రతిపాదనలు పంపారు.

త్వరలో రెండు ప్రాజెక్టులు గ్రౌండింగ్

- మంత్రి టిజి. భరత్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో త్వరలోనే రెండు భారీ ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైందని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్ అన్నారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి టిజి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టిజి. భరత్ మాట్లాడుతూ గత సంవత్సరంలో వర్షాలు బాగా కురిసాయని, ఎటువంటి నీటి సమస్య లేదన్నారు. ఈ సంవత్సరంలో, రానున్న సంవత్సరాల్లో కూడా ఎటువంటి నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. హై కోర్టు బెంచ్ ఏర్పాటు కూడా ప్రాసెస్‌లో ఉందన్నారు.ఓర్వకల్ పారిశ్రామికవాడలో పరిశ్రమలు వస్తాయని యువతకు జిల్లాలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో, సిసి రోడ్ల నిర్మాణాలలో ఇంకా అనేక విషయాల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచామన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం వృద్ధి రేట్ 11.56 శాతం వచిందన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నిర్దేశించిన లక్ష్యం మేరకు 16 శాతం సాధించే విధంగా ప్లాన్ చేసుకున్నామన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఒకనోడ్‌గా ఓర్వకల్లు ఉండడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. వేద పండితునికి అర్చకులను సన్మానం నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరంలో 11 మందికి ఉగాది పురస్కారాలు, మంత్రి టీజీ భరత్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్ఒ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి భరత్

భక్తిశ్రద్ధలతో రంజాన్

- నల్లరిబ్బన్లతో ప్రభుత్వానికి నిరసన

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

నగరంలోని ముస్లిం సమాజం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం ఈద్గాలో దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహృద్భావంతో ఐక్యంగా ఉండి, ఎలాంటి మత విద్వేషాలకు తావివ్వకుండా సంతోషంగా ఉంటూ జీవనం గడపాలని, పేదల పట్ల దయ గుణాన్ని కలిగి వారి బాధల్లో పాలు పంచుకుంటూ ఉన్నవారు లేని వారికి, పేదల పట్ల ప్రేమానురాగాలు పంచుతూ ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్త బస్టాండ్ రోడ్డులో గల పాత ఈద్గాలో సయ్యద్ సలీంబాష, సంతోష్ నగర్ లోని కొత్త ఈద్గాలో ముక్తిసయ్యద్ మన్సూర్, లతీఫ్ లవ్ బాలి దర్గాలో సయ్యద్. ఆరిఫ్ పాషా ఖాద్రి లు తమ ప్రార్థనలలో భారతదేశం మత ప్రసక్తి లేని లౌకిక రాజ్యం కావునప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలనిన్నారు. ప్రత్యేకంగా వక్ఫ్‌చట్ట సవరణ చేయరాదని నిరసన గా ముస్లింలందరూ చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రార్థనలు చేశారు. వక్ఫ్ చట్టం సవరణ చేయకుండా ముస్లింల ఆస్తులను కాపాడే విధంగా ప్రధాని మోడీ ఆ బిల్లును పార్లమెంటులో ఆమోదించకుండా చూసేలా అల్లా ఆయనకు మనసు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ ప్రార్థనలలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖమంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఎంపీ భక్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈద్ నవాజ్ అయిన తర్వాత ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పండగ సందర్భంగా హిందువులను తన ఇండ్లకు విందు భోజనాలకు ఆహ్వానించి మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ప్రార్థనలలో మాజీ, తాజా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లు ధరించి నిరసన : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణను రద్దు చేయాలని కోరుతూ ముస్లిం పర్సనల్‌లా బోర్డ్ పిలుపు మేరకు రంజాన్ పండుగ నమాజ్ సందర్భంగా బ్లాక్ రిబ్బన్‌ను ధరించి నిరసన తెలిపారు. వక్ఫ్ చట్ట సవరణ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో జోహారాపురం ఈద్గా ముందు, నగరంలోని పాత ఈద్గా ముందు, పాత బస్తీ నందుగల జామియా మసీద్ ముందు నల్లని రిబ్బన్లను పంపిణీ కార్యక్రమం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జోహార పురంలో జరిగిన నల్లా రిబ్బన్ పంపిణీ కార్యక్రమానికి ఆవాజ్ నగర నాయకులు నూర్‌వలి, షేక్ అహమద్ నాయకత్వంవహించారు. పాత ఈద్గా వద్ద అబ్దుల్ దేశాయి ,ఇంతియాజ్, ఇలియాస్ అధ్యక్షతన నిర్వహించారు .పాత బస్తిలో జామియా మసీదు వద్ద నల్లారిబ్బన్లు పంపిణీ కార్యక్రమానికి అవాజ్ నగర కార్యదర్శి ఎస్ఎండి. షరీఫ్, నగర కమిటీ సభ్యులు ఖాజా పాషా, మహబూబ్ బాషా, షేక్ క్షవాలి ఖలీల్, గౌస్ బాషా ,మాలిక్, జావిద్, మూసమియా తదితరులు కలిసి ముస్లిం సోదరులకు నల్ల రిబ్బన్లు అందజేశారు. వారు మాట్లాడుతూ రంజాన్ నమాజ్ కంటే ముందు కట్టుకొని వక్ఫ్‌బోర్డులను కాపాడాలని, వక్ఫ్‌చట్ట సవరణను రద్దు చేయాలని కోరుతూ అల్లాకు ప్రార్థించి, ప్రభుత్వానికి సాయంత్రం వరకు నిరసన తెలపాలన్నారు.

కర్నూలు క్రైమ్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బోర్డు బిల్లును వెంటనే రద్దు చేయాలని కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు సర్పంచ్ ఎస్ బాలపీరా అన్నారు. బిల్లుకు నిరసనగా తాండ్రపాడు, కర్నూల్, గ్రామ ప్రజలు రంజాన్ సందర్బంగా నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. మన దేశంలో కొన్ని రాష్ట్రాలలో ఈ బిల్లును రద్దు చేశారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా రద్దు చేయాలని కోరారు. సర్పంచి బాలపీరా, ఎంపిటిసి మహబూబ్ బాషా, అడ్వకెట్ మహబూబ్ బాషా, మునీర్‌బాషా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తబస్టాండ్ ఈద్గా వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న చిన్నారులు

నిరసన తెలుపుతున్న ముస్లింలు

2న కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అభివాదం చేస్తున్న ఫ్యాప్టో నేతలు

పెండింగులో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విడుదల తో పాటు, పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు తదితర అంశాలను పరిష్కరించాలని ఈనెల 2న కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ కె. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.హృదయరాజు పేర్కొన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని ఎస్‌టియు భవనంలోఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు. జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవలాల్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కో చైర్మన్ కె.ప్రకాష్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి హదయ రాజు పాల్గొని మాట్లాడుతూ కరోనా కాలం నుండి మరణించిన ఉపాధ్యాయ , ఉద్యోగుల పిల్లలకు ఇవ్వాల్సిన కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. పిఆర్‌సి కమిటీ వేసి, ఐఆర్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ భాస్కర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్ నవీన్ పాటి, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు రంగన్న, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి జనార్ధన్ శ్రీనివాస్ రెడ్డి (ఎ పి టి ఎఫ్ 1938), వెంకట రాముడు(డి టి ఎఫ్), నందీశ్వరుడు(బి టి ఎ), లక్ష్మయ్య పి ఈ టి అసోసియేషన్, తదితరులు పాల్గొన్నారు.

గౌరు దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఉగాది పండుగ సందర్భంగా కల్లూరులోని చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరు దంపతులు మాట్లాడుతూ తెలుగువారందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ ఉగాది పండుగను ఇంటిల్లిపాది ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.

చౌడేశ్వరి దేవి ఆలయంలో గౌరు దంపతుల పూజలు

కలెక్టర్ సారు మంచి నీరు ఇప్పించండి ...!

ప్రజాశక్తి-సి బెళగల్ : మా బడిలో ఉప్పు నీరు తాగలేక పోతున్నామని, సురక్షితమైన నీరు ఇప్పించండి సారూ అంటూ జిల్లా కలెక్టర్‌ను కృష్ణదొడ్డి విద్యార్థులు మొరపెట్టుకొన్నారు. ఒకటి నుండి ఐదు తరగతుల వరకు 85 మంది విద్యానభ్యసిస్తున్నారు. ఇద్దరూ ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. ఇక్కడే విద్యార్థులకు గతంలో నాడు నేడు కింద తాగునీటీ కోసం చేసిన ఖర్చు వృథా అయ్యింది. ఒక ట్యాంకు ఏర్పాటు చేసి కింద కుళాయిలు కూడా అమర్చినారు. అందులోకి ఉప్పు నీరును సరఫరా చేయడం వలన తాగుటకు ఏమాత్రం వీలుగా లేక పోవడంతో కుళాయిలు ఒక్కటి పని చేయడం లేదు. ట్యాంకుకు నీళ్లు సరఫరా చేయడం లేదు. కేవలం మధ్యాహ్నం భోజనం వేళ మాత్రమే ప్లేట్లు కడుక్కోవడానికి వినియోగించు కుంటున్నారు. విద్యార్థులకేమో మంచి నీరు లేక ఇళ్ల దగ్గర నుండే బాటిళ్ల ద్వారా తెచ్చుకొని తాగుతున్నారు. వేసవి కాలం కావడంతో మళ్ళీ దాహం వేస్తే నీటి కోసం ఇళ్లకు వెళ్లేందుకు వీలు పడక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు విన్నవించినా స్పందన లేదు. గత్యంతరం లేక ఉన్నతాధికారులకు మొర పెట్టుకోక తప్పడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు.

బాటిళ్లతో ఇంటి నుంచి నీళ్లు తెచ్చుకున్న చిన్నారులు

ఉగాది పురస్కారం పట్ల హర్షం

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

ఈ ఏడాది సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేసిన వారికి ఇచ్చే టీజివి కళాక్షేత్రం వారి ఉగాది పురస్కారం సాహితీ స్రవంతి రాష్ట్రకార్య దర్శి జంధ్యాల రఘుబాబుకు రావడం పట్ల సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల బసప్ప, ఆవుల చక్రపాణి యాదవ్‌లు హర్షం ప్రకటించారు. ఈ మేరకు నంద్యాల సాహితీ స్రవంతి జిల్లా ఉపాధ్యక్షులు అన్నెం శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు సభావేదికపై జంధ్యాల రఘుబాబును ఘనంగా సత్కరించారు. సాహిత్యరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా కర్నూలు సునయన ఆడిటోరియంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కర్నూలుకు చెందిన ఆరుగురు కవులు పాల్గొన్నారు. కల్యాణదుర్గం స్వర్ణలత, కర్నాటి చంద్రమౌళిని, కెంగార మోహన్, స్వరూప్‌సిన్హా దీపక్, ఇనాయతుల్లాలు కవిసమ్మేళనంలో పాల్గొని కవితాపఠనం చేశారు. వీరందరిని రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ డా.నవ్యలు సత్కరించారు.



జె.రఘుబాబును సత్కరిస్తున్న టిజివి, పుల్లయ్య

రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న ఎంపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని సంతోష్ నగర్ ఈద్గాలో నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో ఎంపి బస్తిపాటి నాగరాజు, టిడిపి నేత వాహిద్ పాల్గొన్నారు.. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్నేహం, కరుణ, క్రమ శిక్షణ దయగుణాలకు రంజాన్ ప్రతీక అని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రమీలాదేవికి ఉద్యోగ వివరణ సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండల పరిషత్తు సూప రిండెంట్ గా విధులు నిర్వ హిస్తూ రిటైర్డ్ అయిన ప్రమీ లాదేవి, రామ సుబ్బారెడ్డి దంప తులను సోమవారం దేవ నగర్ లోని ఆమె స్వగృహంలో బంధువులు, స్నేహితులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆమె తల్లిదండ్రులు రుక్మిణమ్మ, తిమ్మారెడ్డి ఆశీస్సులు తెలిపారు. మిగతా జీవిత కాలం ఆయురారోగ్యాలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, ప్రజాహిత వేదిక నాయకులు ధనుంజయ, కల్పన, మురళి, వెంకటస్వామి, రఘుబాబు, నరసింహా, నవాజ్, మునిస్వామి, ఎల్లగువేర పాల్గొన్నారు.

ప్రమీలాదేవి దంపతులను సన్మానిస్తున్న బంధుమిత్రులు, అభిమానులు

పత్తికొండలో మౌలిక వసతుల కరువు

-ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బంది వర్ణనాతీతం - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండలోని రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. మరుగుదొడ్లు, తాగునీరు, చలివేంద్రాలు లేక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో ప్రజలు తాగునీటి కోసం రోడ్లపై తిరుగుతూ, హోటళ్ల ముందు నీరు తాగుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు, వామపక్ష పార్టీల నాయకులు పలుమార్లు అధికారులను కోరారు. అధికారులు త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చెబుతున్నా, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కూటమి ప్రభుత్వంలో పట్టణ, గ్రామీణ, ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా పాలన కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పత్తికొండ డివిజన్ కేంద్రంలోని ఆర్‌డిఒ, సబ్ రిజిస్ట్రార్, అగ్రికల్చర్, ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్, ట్రెజరీ, ఎంపిడిఒ, ఉపాధి హామీ, హౌసింగ్ కార్యాలయం దగ్గర కనీస వసతులు కూడా కనిపించవంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యకలాపాల కోసం పత్తికొండ ,తుగ్గలి, మద్దికేర ,దేవనకొండ, ఆస్పరి ,ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల నుండి రోజుకు సుమారు 10,000 మంది పైగా ప్రజలు పత్తికొండకు రాకపోకలు సాగిస్తున్నారు. తాగునీరు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు కనిపించడం లేవు. మహిళలు చాలా ఇబ్బందులు పడుతుంటారు. రోజురోజు ఎండ తీవ్రత ఎక్కువకాలంతో కార్యకలాపాలకు వచ్చిన ప్రజలు నీరు తాగడానికి దాహం దాహం అంటూ రోడ్లపై పరిగెడుతూ హోటళ్ల వద్ద దాహం తీర్చుకుంటున్నారు. ఏదైనా కొంటే, లేదా తింటేనే తాగడానికి నీళ్లిస్తామని హోటళ్ల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు.

వామపక్ష పార్టీలు , ప్రజా సంఘాలు నాయకులు పలుసార్లు పత్తికొండలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పుడు సానుకూలంగా స్పందిస్తున్నారు. తరువాత పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం: ఎంపిడిఒ స్వర్ణలత

ప్రతి గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో బస్టాండు, రద్దీ ప్రాం తాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలను జారీ చేశాం. మరుగు దొడ్లపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

అధికారులకు పట్టించుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

పత్తికొండ సమస్యలను పరిష్కరించాలి. అధికారులకు పలు మార్లు తెలిపాం. వృద్ధులు వికలాంగులు మహిళలు కాలకృత్యాల కోసం ఇబ్బందులు పడుతున్నా స్పందన లేదు.ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

మార్కెట్ యార్డు సెక్రటరీకి ఘన సన్మానం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రామ్మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న అతిథులు

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిని సన్మానించారు. రామ్మోహన్‌రెడ్డి 38 ఏళ్లు విధులు నిర్వహించి, విరమణ పొందారు. సోమవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అతిథులుగా జిల్లా కాటన్ మర్చంట్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి హాజరై మాట్లాడారు. ఆదోని మార్కెట్ యార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. రైతు సమస్యలను తన సమస్యలకు భావించి ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా కృషి చేశారని చెప్పారు. అనంతపురం పూలమాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ అసిస్టెంట్ సెక్రటరీ శాంత్ కుమార్, సూపర్‌వైజర్ రాము, అశోక్ పాల్గొన్నారు.

ప్రవీణ్ పగడాల మృతి ఘటనపై

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

- క్రిస్టియన్ చర్చెస్ ఫోరం అధ్యక్షులు జోసఫ్ జాషువా విక్లిఫ్

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న జోసఫ్ జాషువా విక్లిఫ్

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలను బయట పెట్టాలని ఆదోని క్రిస్టియన్ చర్చెస్ ఫోరం అధ్యక్షులు పాస్టర్ జోసెఫ్ జాషువా విక్లిఫ్ కోరారు. సోమవారం పట్టణంలోని రాంజల రహదారిలో ఉన్న సిఆర్ చర్చి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై క్రైస్తవ సమాజానికి ఎన్నో అనుమానాలు ఉన్నాయని తెలిపారు. కొందరు కల్పితమైన వీడియోలను వైరల్ చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అవాస్తవాలను వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలు వెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వం క్రైస్తవ సేవకునికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే శాంతియుత ఆందోళనలు నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ఎసిసిఎఫ్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఆంథోని, ఉపాధ్యక్షులు ఏసురాజ్, ట్రెజరర్ శేషం దేవదాస్, తిమోతి, ఆర్.ప్రకాష్, సజీవరాజు, రాజశేఖర్, జయరాజు, వైపి డేవిడ్, సుందర్ సింగ్, జయరాజ్ ఉన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చలివేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని ముఖ్య కూడళ్లలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించారు. వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ సోమవారం చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలకు తాగునీరందిచడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడంలో ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. వైసిపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకె.శివ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యుకె.రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహ్మద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పాల శ్రీనివాస్ రెడ్డి, కోటకొండ నరసింహులు, విశ్వనాథ్, విశ్వనాథ్, రమేష్, సోమేష్, గడ్డం అంజి, గురువయ్య, మాబాష, దేవరాజు, రసూల్, మహబూబ్ బేగ్, షేక్ చాంద్, హనీఫ్, ఆర్ఎస్ బాష, ప్రభాకర్, సోషల్ మీడియా సభ్యులు షరీఫ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రవీణ్ పగడాల మృతికి నివాళి

ప్రజాశక్తి - నందవరం

ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

నందవరం మండలం హాలహర్వి గ్రామ టివిఎం చర్చి సంఘ ఆధ్వర్యంలో ప్రవీణ్ పగడాల మృతి నివాళిగా 500 మంది శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. 167 జాతీయ రోడ్డుపై దాదాపు గంటసేపు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రమాద మరణమా..? హత్యనా అనే విషయాన్ని త్వరగా ప్రభుత్వం పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా తేల్చాలని వారు కోరారు. ముఖ్య అతిథులుగా జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య పాల్గొని మాట్లాడారు. స్థానిక సంఘకాపరి జాన్ మోజెస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు, టిడిపి సోషల్ మీడియా అధ్యక్షులు మణికుమార్, ఆనంద్ బాబు, దాసు, ఏసేపు, ప్రతాప్, ఇమ్మానుయేలు, పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న పాల్గొన్నారు.

తప్పని ఎదురుచూపులు..!

- అందని ఉపాధి కూలిలు - 77 రోజుల బిల్లులు పెండింగ్
- రూ.2 కోట్లకు పైగా బకాయిలు

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధి వేతనాల కోసం కూలీలకు ఎదురుచూపులు తప్పడం లేదు. కూలీలు వలస వెళ్లాల్సిన పని లేదని ఉన్నచోట పనులు కల్పిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా చెబుతున్నాయి. కూలి డబ్బులను చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఉపాధి కూలీలు చేసిన పనులకు వారానికోసారి కూలి డబ్బులు ఇవ్వాల్సి ఉంది. 77 రోజుల పని దినాలు బిల్లులు పెండింగ్ ఉండడంతో కూలీలు ఆందోళనకు గురవుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలకు 11 వారాల దాకా కూలి డబ్బులు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారి జీవనం కష్టంగా మారింది. కూలీలకు గరిష్టంగా రూ.300 కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ

పెండింగ్‌లో ఉన్న 11 వారాల ఉపాధి బిల్లులు తక్షణమే చెల్లించాలి. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో టెంట్లు వేయించి, ప్రథమ చికిత్స కిట్లు పంపిణి చేయాలి. తాగునీరు, మజ్జిగ, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 200 రోజుల పని దినాలు కల్పించి, అలవెన్స్ మంజూరు చేయాలి.

మండలంలో 14,176 జాబ్ కార్డులు

మండలవ్యాప్తంగా 33 గ్రామాల్లో 14,176 జాబ్ కార్డులు ఉండగా 11,993 మంది కూలీలు మాత్రమే పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం ఫారంపాండ్స్ పనులు జోరుగా సాగుతున్నాయి. మండలంలో 181 ఫారంపాండ్స్ మంజూరు కాగా 46 పనులు జరుగుతున్నాయి. ఉగాది పండగ తర్వాత వలస వెళ్లిన కూలీలు గ్రామాలకు చేరుకుంటే ఉపాధి పనులు మరింత జోరందుకుంటాయి.

రూ.2 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్

మండల వ్యాప్తంగా గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 77 రోజుల పని దినాలకు సంబంధించిన బిల్లులు పెండింగ్ ఉన్నాయి. మండలవ్యాప్తంగా రూ.2,17,50,398 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. 11 వారాల కూలి డబ్బులు రాకపోవడంతో చాలా మంది ఉపాధి పనులకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇందులో చాలా మంది సాగు నీటి పరివాహక ప్రాంత గ్రామాలకు రోజువారీ కూలి పనులకు వెళ్తున్నారు. ఆటోల్లో ప్రమాదకరంగా వెళ్తున్నారు.

కుటుంబ పోషణ కష్టంగా ఉంది

- కొల్లు మహానంది, ఉపాధి కూలీ, ఆస్పరి.

ఉపాధి బిల్లులు రాకపోవడంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం కష్టంగా మారింది. పనికి వెళితే పూట గడుస్తుంది. లేకపోతే పస్తులు ఉండాలి. రోజూ ఉపాధి పనులు కల్పిస్తున్నారని సంతోషం ఉన్నా కూలి డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

శ్రీమఠంలో ఘనంగా నూతన పంచాంగ శ్రవణం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి మఠంలో ఉగాది పండగ సందర్భంగా పంచాంగ శ్రవణం చేపట్టారు. ఆదివారం శ్రీమఠం ఆవరణంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు, సంస్కృత విద్యాపీఠం గురువులు, రాష్ట్రపతి ప్రతిభా అవార్డు గ్రహీత, పండితకేసరి, మహా మహోపాధ్యాయ బిరుదాంకితులు రాజా ఎస్.గిరియాచార్యుల ఆధ్వర్యంలో పండితులు విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వాదిరాజాచార్ విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగం చదివి వినిపించారు. ఉగాది సందర్భంగా పీఠాధిపతులు తైల అభ్యంజనంతో స్నానాలు చేసి రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకొని నైవేద్య సమర్పణలో మంగళ హారతులు ఇచ్చారు.

ఉగాది రోజూ ఛైర్మన్ నిరసన దీక్ష

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపల్ ఛైర్మన్ శాంత నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. 'జగనన్న న్యాయం చెప్పన్నా' అంటూ పట్టణంలోని కోట్ల విగ్రహం వద్ద ఈనెల 20న నిరసన దీక్షకు పూనుకున్నారు. ఉగాది, రంజాన్ పండగ ఉన్నప్పటికీ ఆమె నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఆమె చేపట్టిన దీక్ష సోమవారం 12వ రోజు చేరుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నా వాటిలో పాల్గొంటూనే దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సాయంత్రం వరకు కూర్చొని వెళ్తున్నారు. న్యాయం జరిగే వరకు నిరసన దీక్ష ఇలాగే కొనసాగిస్తానని ఆమె తెలిపారు. పదవిపరంగా చేసిన తప్పు నిరూపించండి.. రాజీనామాకు సిద్ధం అంటూ వైసిపి కౌన్సిలర్లకు, నియోజకవర్గ నాయకులకు సవాలు విసురుతున్నారు. ఎందుకు ఈ అవిశ్వాస తీర్మానం తాను చేసిన తప్పు ఏమిటంటూ ఆమె ఈనెల 20 నుంచి నిరసనగళం విప్పుతూనే ఉన్నారు.

బలపరీక్షకు ఏర్పాట్లు : మున్సిపల్ ఛైర్మన్ శాంత పట్ల తమకు విశ్వాసం లేదని ఆమెను పదవి నుంచి దింపాలని వైసిపికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు 34 మంది కలెక్టర్ రంజిత్ బాషాకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ గత రెండు రోజుల క్రితం ఛైర్మన్ శాంత, వైస్ ఛైర్మన్‌లకు, కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ ద్వారా నోటీసులు జారీ చేశారు. ఈనెల 16న మున్సిపల్ కౌన్సిలర్లు బలపరీక్షకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. అందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ చెబుతున్నారు.

నేటి నుంచి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటా : ఛైర్మన్

వైసిపి నాయకులు కౌన్సిలర్లు తన పట్ల అవలంభిస్తున్న రాజకీయ దురుద్దేశాలను, అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలోనే తేల్చుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ శాంత తెలిపారు. సోమవారం దీక్ష శిబిరంలో ఆమె మాట్లాడారు. జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తూ 12 రోజులుగా దీక్ష చేశామన్నారు. 13వ రోజు నుంచి ప్రజా క్షేత్రంలో దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. వైసిపి నాయకులు అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఆదోని మున్సిపాలిటీలో పాలనపరంగా ఎలాంటి తప్పిదాలూ, అక్రమాలూ చేయలేదన్నారు. డబ్బు కోసమే తనను పదవి నుంచి దించాలని వైసిపి కౌన్సిలర్లు, నాయకులు కుట్ర పన్నారని విమర్శించారు.

దీక్ష చేపడుతున్న ఛైర్మన్ శాంత

వసంత వేడుకలో ఇరువర్గాలు ఘర్షణ

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని మరకట్టు గ్రామంలో ఉగాది పండగ పర్వాదినాన సోమవారం వసంత వేడుకలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న సిఐ రవి శంకర్ రెడ్డి, ఎస్ఐ మహ్మద్ గ్రామంలో పర్యటించి అల్లర్లకు పాల్పడకుండా ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు. ఘర్షణలో స్వల్పంగా గాయపడిన వారిని ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గార్లదిన్నెలో గడ్డివాములు దగ్ధం

- నాలుగు పశువులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని గార్లదిన్నె గ్రామంలో పెద్ద ఈరన్న, చిన్న ఈరన్న ఇంటి దగ్గర ఉన్న గడ్డివాములు సోమవారం ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. పక్కన ఉన్న రెండు కోడెదూడలు, గేదెకు మంటలు వ్యాపించడం వల్ల గాయాలయ్యాయి. గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి పక్కన ఉన్న చేదు బావికి మోటార్ వేసి మంటలు అదుపు చేశారు. అగ్నిమాపక సిబ్బంది రావడంతో మంటలు పూర్తిగా ఆర్పేశారు. తమకు సుమారు రూ.3 లక్షలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

ఘనంగా హోలీ వేడుకలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలో రంగుల పండగ హోలీ వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి చిన్నారులు, యువకులు, చిన్న, పెద్ద తేడా లేకుండా రంగుల్లో మునిగితేలారు. యువకులందరూ ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, కులమతాలకతీతంగా వైభవంగా సంబరాలు చేసుకున్నారు. మండలంలోని పెద్ద హరివాణం, పెద్దతుంబలం, మదిరె, చిన్నహరివాణం, కపటి, పెసలబండ, నాగలాపురం తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొని రంగుల్లో మునిగితేలారు. యువకులు సంతోషంతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

శ్రీశక్తి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - నందవరం

'శ్రీశక్తి ఆటో యూనియన్' ఆధ్వర్యంలో నందవరం బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం యూనియన్ సభ్యులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతేడాది ప్రజల దాహాన్ని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోజూ ప్రయాణికులు సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడకొచ్చి వాహనాల కోసం ఎదురు చూస్తుంటారని చెప్పారు. ఆ సమయంలో ప్రయాణికులు దాహంతో ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు, ప్రజలు ఎక్కువగా సంచరిస్తుంటారని, వారిని దృష్టిలో ఉంచుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శ్రీశక్తి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న యూనియన్ సభ్యులు

వైభవంగా ముగిసిన ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల, మండలంలోని వివిధ గ్రామాల్లో తెలుగు సంవత్సరాది ఉగాది పండగ వేడుకలను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించుకున్నారు. గోనెగండ్లలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, అనంతరం సాయంత్రం మొదటి రోజు ప్రభను స్థానిక సంత మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు ఊరేగించారు. రెండోరోజు సోమవారం గ్రామంలో రంగులు చల్లుకొని వసంతోత్సవం ఆడారు. స్థానిక శ్రీరాంనగర్ కాలనీ వద్ద మేజర్ పంచాయతీ సర్పంచి హైమావతి ఆధ్వర్యంలో మహిళలు ఉట్టి కొట్టారు. సాయంత్రం వీరశైవ పీఠాధిపతి శివయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రభను సంత మార్కెట్ నుంచి ఎల్ఎల్‌సి కాలువ శివాలయం వరకు ఊరేగించారు. అందరికీ మంచి జరగాలని ప్రార్థించి పంచాంగ పఠనం చేసినట్లు శివయ్య స్వామి తెలిపారు.

ఎద్దుల గిరక బండి లాగుడు పోటీలు

గోనెగండ్లలోని కురువపేట సమీపంలో శ్రీశ్రీఎల్లమ్మ దేవాలయం వద్ద జోడు ఎద్దుల గిరక బండి లాగుడు పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొదటి స్థానం పొందిన అచ్చుగట్ల బడేవున్‌కు అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్ రూ.10 వేలను, రెండో బహుమతి వడ్డే నారాయణకు టిడిపి నాయకులు భారతం గౌవుండా రహమతుల్లా రూ.8 వేలను, మూడో బహుమతి గొల్ల రాఘవేంద్రకు టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు రూ.5 వేల నగదును అందజేశారు. టిడిపి నాయకులు తిరుపతయ్య నాయుడు, బేతాళ బడేసా, నజీర్ సాహెబ్, పోలకల్ వెంకటేష్, మదీన, కొత్తింటి ఫక్రుద్దీన్, టమాటా హుస్సేన్, రమేష్ నాయుడు, చిట్యాల మునెప్ప, బతకన్న పాల్గొన్నారు. **ఆలూరు** మండలంలోని మనేకుర్తి, ముసానహళ్లి, కురుకుంద గ్రామాల్లో ఉగాది పర్వాదినాన గ్రామస్తులు, భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా రథోత్సవాలు నిర్వహించారు. మనేకుర్తి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి, ముసానహళ్లిలో సోమేశ్వర స్వామి, కురుకుంద గ్రామంలో వెలసిన శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పూల అలంకరణలో ఉంచి రథోత్సవాన్ని ఎదురు బసవన్న వరకు లాగి పూజలు నిర్వహించి తిరిగి స్వామివారిని ఆలయంలో ప్రతిష్టించారు. రథోత్సవం సందర్భంగా విద్యుత్ అధికారులు, పోలీసు సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు నిర్వహించారు.

బహుమతులు అందజేస్తున్న టిడిపి నాయకులు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సోమవారం పట్టణంలోని పెద్ద మసీదు విద్యుద్దీపాలంకరణతో కళకళలాడింది. రంజాన్ సందర్భంగా పట్టణంలోని జామియా మసీదు ఆవరణమంతా జనం రద్దీతో నిండిపోయింది. ఇక్కడ ప్రార్థన చేసుకోవడం ఆదోని ముస్లింలు పవిత్రంగా భావిస్తారు. సుమారు 3 వేల మంది ముస్లింలు ఒకేసారి నమాజ్ చేశారు. ప్రార్థనకు వచ్చే వారికి ఇబ్బందులు ఉండకుండా అన్ని ఏర్పాట్లు చేశామని జామియా మసీద్ ట్రస్ట్ సౌదీ రావుఫ్ తెలిపారు. ఎలాంటి మత విద్వేషాలకు తావివ్వకుండా సంతోషంగా ఉంటూ జీవించాలని, పేదల పట్ల దయ గుణం కలిగి వారి బాధల్లో పాలు పంచుకోవాలని సూచించారు. చందా సాహెబ్ దర్గా, మాస మసీద్ గుల్షన్ దర్గా తదితర మసీదు, దర్గా ప్రాంతాల్లో కొత్త బట్టలు ధరించి ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోకుండా డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో సిఐలు శ్రీరామ్, రామలింగయ్య, రాజశేఖర్ రెడ్డి సమక్షంలో మసీదులు, దర్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. **ఎమ్మిగనూరు** నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని పార్కు రోడ్డులో ఉన్న ఈద్గా, అలాగే కమిటీ రోడ్డులో ఉన్న పెద్ద ఈద్గాల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు ఎమ్మెల్యే బీవీని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని స్టేట్ బ్యాంకు దగ్గర గల ఈద్గా, కమిటీ రోడ్డులో గల ఈద్గాలో రంజాన్ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక భర్త, వైసిపి సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, వైసిపి రాష్ట్ర వీరశైవ లింగాయత్ అధ్యక్షులు వై.రుద్రగౌడ్, వైసిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కె.గడ్డం లక్ష్మి నారాయణ రెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కె.జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసీం బేగ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహ్మద్, రసూల్, రియాజ్, గురవయ్య, మాబాష, సయ్యద్ చాంద్, సయ్యద్ ఫయాజ్, మహబూబ్ బేగ్, హనీఫ్, గౌస్, అబ్దుల్లా, ఖలీల్, నాసిర్, హజరత్, అబ్దుల్లా, ఆర్ఎస్.బాష, ఇమ్రాన్, షాధు పాల్గొన్నారు. **మంత్రాలయంలో** రంజాన్ వేడుకలు ముస్లింల ఆధ్వర్యంలో పేష్ ఇమామ్ ఖాజా బందేనమాజ్ నేతృత్వంలో పాత ఊరిలో ఉన్న జామీయ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం అక్కడ నుంచి పురవీదుల గుండా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఈద్గా వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకో కుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో ఎస్ఐ శివాంజులు తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దలు గాజుల బాష, సాబ్ జాన్, నూర్ అహ్మద్, ఫక్రుద్దీన్, ఖాజా హుస్సేన్ తాత, నన్నే సాబ్, పింగాణి ఖాజా, సాబువలీ, అక్బర్ వలీ, బాష, రఫీ, చాంద్, నూర్ పాల్గొన్నారు. **హాలహర్వి** మండలంలోని చింతకుంట గూళ్యం గ్రామంలో రంజాన్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చింతకుంటలోని పెద్ద మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించారు. అనంతరం తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. **హోళగుంద**లో ఆహలె హదీస్, ఆలేసున్నతుల్ జమాత్, తబ్లిక్ జమాత్, దూదేకుల సున్ని జమాత్ మసీదుల నుంచి ముస్లింలు పురవీధుల గుండా ఈద్గాకు చేరుకుని నమాజు చేశారు. అహలె హదీస్ ఈద్గాలో మౌల్వి హబీబుల్లా జామయి మాట్లాడారు. డీఎస్పీ వెంకట్రామయ్య, సిఐ రవిశంకర్ రెడ్డి, ఎస్ఐ దిలీప్ కుమార్ బందోబస్తు నిర్వహించారు. గజ్జహల్లి, వందవాగిలి, ఇంగలదహాల్, ఎల్లార్తి, హెబ్బటం, ఎండి హల్లి, సులువాయి, నెరణికి, తదితర గ్రామాల్లో రంజాన్ పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. ముతవల్లిలను, ఇమామ్, మౌజన్లను శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. **కౌతాళం,** హాల్వి, చూడి, నదిచాగి, చిరుతపల్లి, గుడికంబాలి, బాపురం, కామవరం, ఎరిగేరి, బదినెహాలు, కుంటనహాలు, ఉపరహాలు, రౌడూరు, ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. తమ ఇళ్ల నుంచి, మసీదుల నుంచి బయల్దేరి ఈద్గా వద్ద నమాజ్ చేశారు. మన మతాన్ని ఆదరించి పర మతాన్ని గౌరవించాలన్నారు. స్థానికంగా ఉన్న జామియా, నూరాని, మదీనా, అక్సా మసీదుల ముస్లింలు వచ్చి ఈద్గా వద్ద, శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **దేవనకొండ**తో పాటు వివిధ గ్రామాల్లోని ముస్లింలు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముస్లింలు ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **చిప్పగిరి**లోని బాగ్దాది రహమతుల్లా సయ్యద్ షా సుల్తాన్ మొహిద్దీన్ ఖాద్రీ దర్గా వద్ద ఉన్న ఈద్గాలో సయ్యద్ షా వంశీయులు సయ్యద్ అర్షద్ ఖాద్రీ మాట్లాడారు. అనంతరం సత్తార్ హాజీ ఖాద్రీ, భంభం సాహెబ్ దర్గాలు, బాబా ఫక్రుద్దీన్ మకాన్‌లో ప్రార్థనలు నిర్వహించారు. సయ్యద్ షా వంశీయులు డాక్టర్ సయ్యద్ అరిఫుద్దీన్ ఖాద్రీ, మండల కో ఆప్షన్ సభ్యులు ముట్టాల్ సర్వర్ ఖాన్, ముల్లా పెద్ద సత్తార్ వలీ, గుడ్డం టిప్పు సుల్తాన్, పాల్గొన్నారు. నేమకల్లు గ్రామంలోని బస్టాండ్ దగ్గర ఉన్న ఈద్గాలో గడ్డంవల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **కోసిగిలో** వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా తమ తమ ఇళ్ల నుంచి, మసీదుల నుంచి ర్యాలీగా బయల్దేరి రైల్వే గేటు పక్కన ఉన్న ఈద్గా వద్ద ర్యాలీగా వచ్చి నమాజ్ చేశారు. మత పెద్ద జాకీర్ మౌలానా రంజాన్ గొప్పతనం వివరించారు. స్థానికంగా ఉన్న జామియా, నూరాని సున్ని, మదీనా, మజీద్ ఏ అక్సా, అన్వరుల్లా ఫారుఖీ మసీదుల ముస్లింలు వచ్చి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **ఆదోని (రూరల్)** మండలం పెద్దహరివాణం, పెద్దతుంబలం, మండిగిరి, పాండవగల్, జాలమంచి, కుప్పగల్, గణేకల్ తదితర గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **గోనెగండ్ల**లో ముస్లింలు రంజాన్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలను ఆచరించిన ముస్లింలు ఉదయాన్నే వివిధ మసీదులతో పాటు ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జామియా మసీదు హఫీజ్ ఖతీఫ్ అనస్ మాట్లాడారు. కష్టాల్లో ఉన్నవారి ఇబ్బందులు తొలగిపోవాలని, వర్షాలు కురవాలని ప్రత్యేక దువా నిర్వహించారు.

వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి : అనంతరం ముస్లింలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్-2024 బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ చట్టం వల్ల ముస్లింల హక్కులు, వక్ఫ్ బోర్డు ఆస్తులకు, ఉనికికి ప్రమాదం ఉందని, ఈ చట్టంపై పునరాలోచించి కేంద్రంలో క్రియాశీలకంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించి ముస్లింల హక్కులను కాపాడాలని కోరారు.

ఎమ్మిగనూరులో సందేశాన్నిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కౌతాళం

ఆదోనిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గోనెగండ్లలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దేవనకొండలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

హాలహర్వి

హోళగుంద

మంత్రాలయం

ఆదోని (రూరల్)లో...

కోసిగిలో...

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1316/2023
ఆర్.సోమశేఖర్‌రెడ్డి. ...వాది
-వర్సెస్-
యం.ఆంజనేయులు. ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్సు
యం.ఆంజనేయులు తండ్రి యం.చిన్న అచ్చన్న, వ్యాపారం, ఇంటి.నెం. 83-27-288, శరీన్‌నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.
పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీ మీద దావా మొత్తము రూ.85,934/- ముందు వడ్డీ,కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 25-4-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదురు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 25-04-2025
వి. సంజీవరెడ్డి,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.